విజ్జేశ్వరం వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం

విజ్జేశ్వరం వద్ద నిలిచిపోయిన ట్రాఫిక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రోడ్డు కం రైలు బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిషేధించడంతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల మధ్య రాకపోకలు అటు ధవళేశ్వరం కాటన్ బ్యారేజీపైనా, గమాన్ ఇండియా బ్రిడ్జిపై నుంచి నడుస్తున్నాయి. అయితే దసరా సెలవులు కావడంతో ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు ప్రయాణిస్తున్న ప్రజలతో ఆయా బ్రిడ్జిలపై రాకపోకలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే విజ్జేశ్వరం వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గుతోంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే క్రమంలో పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు.

నత్తనడకన ఈ శ్రమ్ నమోదు

- జిల్లాలో 5,44,810 మంది అసంఘటిత కార్మికులు
- నమోదుకు దూరంగా 2,27,796 మంది
- ఉచిత నమోదుకు అక్రమ వసూళ్లు
- అవగాహన కల్పించడంలో అధికారుల విఫలం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అసంఘటిత రంగ కార్మికుల భద్రత, సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఈ-శ్రమ్ లక్ష్యం జిల్లాలో నెరవేరడం లేదు. కార్మికులకు అవగాహన కల్పించకపోవడం, ప్రభుత్వం ప్రచారం నామమాత్రంగా నిర్వహించడం, కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు అక్రమంగా డబ్బులు వసూళ్లు చేయడం వంటివి కారణాలుగా నిలుస్తున్నాయి. మూడేళ్ల క్రితం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు కనీసం లక్ష్యం నెరవేరలేదు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో 5,44,810 మంది అసంఘటిత రంగ కార్మికులున్నారని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు కేవలం 58 శాతం మంది మాత్రమే వివరాలు నమోదు చేసుకున్నారు. గ్రామం యూనిట్‌గా కార్మికులను గుర్తించి నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటే ప్రక్రియ వేగవంతం అయ్యే అవకాశాలున్నాయి.

ఈ శ్రమ్ పథకం ప్రయోజనాలు

.ఈ-శ్రమ్‌లో చేరిన ప్రతీ అసంఘటిత కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నంబరుతో (యూఎఎన్)గుర్తింపు కార్డు ఇస్తారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరంపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బివై) కింద రూ.2 లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా కల్పిస్తారు. ప్రభుత్వం అ సంఘటిత రంగ కార్మికుల కోసం చేసే పథకాలు, విధానాలకు ఈ డేటా బేస్‌నే ప్రామాణికంగా తీసుకోనున్నారు. వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారిక ఉపాధి కల్పించడం లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు. కార్మికుల సామాజిక భద్రత కోసం అందించే ఆర్థిక సాయం కార్మికులకు లేదా నామినీ ఖాతాకు నేరుగా జమ చేస్తారు. దీంతోపాటు ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌దన్‌లో కార్మికులు చేరే అవకాశం ఉంది.

అసంఘటిత రంగ కార్మికులంతా అర్హులే

ఈ శ్రమ్ పథకంలో చేరేందుకు అసంఘటిత కార్మికులందరూ అర్హులే. వ్యవసాయ రంగ కూలీలు, ఆశా వర్కర్లు, వలస కార్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు, మత్స్య కార్మికులు, పాల వ్యాపారులు, చేతివృత్తి వారు, భవన, ఇతర కార్మికులు, ఇఎస్ఐ, ఇపిఎఫ్ సభ్యత్వం లేని వారంత అర్హులు. చేనేత కార్మికులు, వండ్రంగులు, ఇటుక బట్టి, క్వారీ కార్మికులు, మిల్లు కార్మికులు, వార్తా పత్రిక విక్రేతలు, ఆటో డ్రైవర్లు, రిక్షా కార్మికుడు, కూరగాయలు, పండ్ల విక్రేతలు, పశు సంవర్ధక కార్మికులు, బీడీ రోలింగ్ కార్మికులు, క్షురకులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్న, సన్న కారు రైతులు, పాడి పరిశ్రమ, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, టైల్స్, ఎలక్ట్రిషన్, వెల్డింగ్, ఇటుక, వ్యవసాయ రంగంలోని కార్మికులు, చేనేత, బీడీ కార్మికులు, రిక్షా, ఆటో, లారీ డ్రైవర్లు నమోదు చేసుకునే అవకాశం ఉంది.

ఉచిత నమోదుకు అక్రమ వసూళ్లు

పథకంలో చేరడానికి 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల లోపు ఉండే కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజి స్ట్రేషన్ ఉచితంగా చేసుకునే వీలును కల్పించారు. కామన్ సర్వీసు సెంటర్లు, గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాలు, సిఎస్‌జీ సెంటర్లు, పోస్టాఫీసుల్లో వివరాలు నమోదుకు అవకాశం కల్పించారు. కామన్ సర్వీసు సెంటర్‌లలో ఉచితంగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. పలువురు కామన్ సర్వీసు సెంటర్ నిర్వాహకులు కార్మికుల వద్ద రూ.50 నుంచి రూ.100 వరకు అక్ర మంగా వసూళ్లు చేస్తున్నారు. దీంతో నమోదుకు కార్మికులు ముందుకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల్లో సిఎస్‌సి కేంద్రాలు అందుబాటులో లేకపోవడం నమోదు ప్రక్రియ నత్తనడకన సాగడానికి మరో కారణంగా నిలుస్తోంది. కార్మికులు తమతమ మొబైల్‌లో ఆన్‌లైన్ విధానంలో సైతం నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారు.

నమోదైన వారికి పిఎం బీమా యోజన అమలు

ఈ శ్రమ్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారికి ప్రధానమంత్రి బీమా యోజన పథకం అమలు జరుగుతోంది. 16 నుంచి 59 సంవత్సరాల లోపు అసంఘటిత రంగాల్లో పనిచేసే వారంతా ఈ శ్రమ్‌లో నమోదుకు అర్హులే. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ శ్రమ్ పోర్టల్‌ను ప్రవేశ పెట్టారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి.

బిఎస్ఎం.వలీ, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్


పోలీసు అమరవీరులక నివాళులర్పిస్తున్న సిబ్బంది, అమరవీరుల స్థూపం వద్ద సెల్యూట్ చేస్తున్న మంత్రి(ఇన్‌సెట్‌లో)

అమరవీరులను నిరంతరం స్మరించుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన వారి సేవలను నిరంతరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన పోలీస్ అమర వీరుల దినోత్సవంలో మంత్రి వేణుగోపాల కృష్ణ, ఎంపి భరత్ రామ్, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, ఎస్‌పి పి.జగదీష్ తదితరులు ముఖ్య అతిథిగా హాజరై పోలీసు అమరవీరులు స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజ సేవలో విధులు నిర్వర్తిస్తూ పోలీసులు అందించే సేవలు స్మరించు కోవడం ప్రతి ఒక్క పౌరుని కర్తవ్యం అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి సేవలను స్మరించు కోవాల న్నారు. సమాజంలో శాంతి భద్రతకు పోలీసులు కృషి చేస్తారని, అదే సమయంలో సమాజం కూడా పోలీసుల పట్ల అంతే బాధ్యత కలిగి ఉండాలన్నారు. విధి నిర్వహ ణలో మరణించిన పోలీసుల ఆత్మకు శాంతి, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎంపి మార్గని భరత్ రామ్, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ నిరంతరం సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల సేవలు నిరుపమానం అని అన్నారు. అదనపు ఎస్‌పి ఎమ్.రజనీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా గత ఏడాది కాలంలో విధి నిర్వహణలో అసు వులు బాసిన పోలీసులను పేరు పేరునా స్మరించు కున్నారు. తొలుత మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ పెరేడ్ కమాండెంట్‌గా ఆర్ఐ వ్యవహరించారు. అనంతరం సభా కార్యక్రమంలో భాగంగా పోలీసు అమర వీరుల స్థూపం వద్ద పుష్పమాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల విధి నిర్వహణలో మృతి చెందిన హెచ్‌సి (బొమ్మూరు పిఎస్) పి. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు పోలీసుల తరపున ఆర్థిక సహాయం, ఆయన సతీమణి దీప్తికి ఉద్యోగ నియామక పత్రాన్ని మంత్రి అందించారు. ఈ సంస్మరణ సభలో అదనపు ఎస్‌పి శ్రీనివాస రావు, రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, హెచ్‌సిలు, కానిస్టేబుల్స్, హోంగార్డులు, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద్భంగా ఎస్ఐ రమణ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము వంటిదన్నారు. విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అమరవీరులయ్యారని, వారిని నిరంతరం స్మరించుకోవాలన్నారు. ఈ ర్యాలీలో నందన ఫౌండేషన్ సభ్యులు రవి, మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు, నాయకులు ముళ్ల మల్లిబాబు, ఆటో యూనియన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బయోమెట్రిక్ తప్పనిసరి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ధాన్యం కొనుగోలుకు బయోమెట్రిక్ తప్పనిసరిని వ్యవసాయ శాఖ అధికారి ఎం.విశ్వాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రతి రైతు ధాన్యం అమ్మకం కొరకు, కొనుగోలు కేంద్రంలో ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలన్నారు. జిపిఎస్ చేసిన వాహనాల్లో మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలనీ సూచించారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

రాజానగరం ఈ నెల 26న సిఎం జగన్ రాజమహేంద్రవరం రానున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కలెక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్, ఎంఎల్ఎ జక్కంపూడి రాజాలతో కలిసి శనివారం పరిశీలించారు. దివాన్ చెరువు సమీపంలోని జిబివి లే అవుట్ వద్ద హెలిపాడ్, రూట్ మ్యాప్ పాయింటింగ్ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భం గా మంత్రి వేణుగోపాల్ మాట్లాడుతూ స్థానికంగా నిర్వహిస్తున్న ప్రైవేటు కార్యక్ర మానికి సిఎం హాజరు కానున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి పరిశీలన చేసి, దిశా నిర్దేశం చేశామన్నారు. ఈ పర్యటనలో ఆర్‌అండ్‌బి అధికారి ఎస్‌బివి.రెడ్డి, డిఇ బివివి మధు సూధన్ పాల్గొన్నారు.

నియామకంపై హర్షం

ఉండ్రాజవరం : బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పేరి కామేశ్వరరావు నియామకంపై స్థానిక బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. కోనసీమ వాసిగా, అపారమైన రాజకీయ అనుభవం కలిగిన పేరి కామేశ్వర రావును నియమించిన సిఎం జగన్‌కు డి.సుధాకర్, ఇ.సత్యకృష్ణ, డి..శ్రీరాం పవన్, కె.గోపాల కృష్ణమూర్తి, కె.సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

- అధికారుల తీరుపై ఆగ్రహం
- సకాలంలో రాని సభ్యులు..
- వెనుదిరిగిన ఎంఎల్ఎ

సమస్యలపై నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - గోపాలపురం

గ్రామాల్లో నెలకున్న సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజాప్రతినిధులు గళమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సివుంది. అయితే పాలకవర్గంలోని ముగ్గురు సభ్యులు మినహా ఎంపిపితో సహా ఇతర సభ్యులు సకాలంలో హజరుకాకపోవడంతో 3.15 గంటలకు సమావేశపు హాలుకు చేరుకున్న ఎంఎల్ఎ తలారి వెంకట్రావుకు పరిస్థితిని చూసి అసహనంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. అనంతరం ఎంపిపి అధ్యక్షతన 11 మంది ఎంపిటిసి సభ్యులు, 4 సర్పంచులతో సమావేశం ప్రారంభం అయ్యింది. ఈ సమావేశంలో సుమారు 27 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొనాల్సివుండగా, 19 శాఖలకు చెందిన వారు మాత్రమే పాల్గొన్నారు. ఇందులో కొందరు అధికారులు అయితే, మరికొందరు సిబ్బంది పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా చిట్యాల ఎంపిటిసి సభ్యులు బూసి దేవీశ్వరి, కరిచర్లగూడెం సర్పంచ్ అన్సర్ భాష, సంజీవపురం సర్పంచ్ ఇళ్ళ శ్రీరామమూర్తి, వేల చింతలగూడెం సర్పంచ్ గోళ్ల దండియ్య, తదితరులు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం ఉండటం లేదన్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా చేస్తున్న కరెంటు కోతల వల్ల ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశాఉరు. వేలచింతలగూడెంలో నిరుపేద కుటుంబం ఇంటి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన నేటికీ వైర్లు మార్చలేదని, ఫలితంగా ఇంటి నిర్మాణం ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిట్యాలలో జగనన్న కాలనీలో విద్యుత్ సర్వీసును ఏర్పాటు చేయకపోవడంపై విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. అధికార పార్టీలో ఉన్నామో లేక ప్రతిపక్షంలో ఉన్నామో అర్థం కావడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం సమావేశంలో ఎంఎల్ఎ లేకపోతే మా సమస్యను ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, ఎంఎల్ఎ సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎంపిడివి ఆర్.శ్రీదేవిని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి వంగా నారాయణమ్మ, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ కోసమే జెఎఎస్ శిబిరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిరాతకంగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే జెఎఎస్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పలు శిబిరాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు స్పష్టం చేశారు. **ఉండ్రాజవరం** మండలంలోని పసలపూడిలో జెఎఎస్ శిబిరాన్ని ఎంపిడిఒ జివిఎస్ఆర్‌కె.రాజు ప్రారంభించారు. ఈ శిబిరంలో రాజమహేంద్రవరం జిఎస్ఎల్ ఆసుపత్రి ప్రత్యేక వైద్యులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా లక్ష్మి, ఎంపిటిసి కట్టా వెంకటలక్ష్మి, వైసిపి నాయకులు కఠారి సిద్ధార్థ రాజు, షేక్ షాజహాన్, చామర్తి తమ్మిరాజు, కట్టా గోపాలకృష్ణ, పంచాయితి కార్యదర్శి అంగర శ్రీనివాసు,తదితరులు పాల్గొన్నారు. **గోకవరం** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో జెఎఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లును పంపిణీ చేశారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్ నెస్ సెంటర్లను, ఆర్‌బికెను ప్రారంభించారు. నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాప చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటమస్వామి, వైసిపి నాయకులు దాసరి రమేష్, సుంకర వీరబాబు, పాటి రాంబాబు, అచ్చిబాబు, దొడ్డి నాగేశ్వరరావు, ఇఒపిఆర్‌డి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలోని బ్రాహ్మణగూడెంలో జెఎఎస్ క్యాంపును సర్పంచ్ జి.కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.రాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, గారపాటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఆశాలు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు దగ్ధంపై చర్యలకు డిమాండ్

డిపో వద్ద ధర్నా చేస్తున్న జువ్వల రాంబాబు, తదితరులు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు డిపోకు చెందిన బస్సు దగ్ధానికి కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు డిపో మేనేజర్ పూర్తి బాధ్యత వహించాలంటూ స్థానిక డిపో వద్ద శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం డిపో తనిఖీకి వచ్చిన ఆర్‌టిసి డిపిటిఒ షర్మిలా అశోక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారేజ్ నుంచి బస్సులు బయటకు వచ్చేటప్పుడు డిఎం పర్య వేక్షణ లేకపోవడం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలపై నిర్లక్ష్యం, కాలం చెల్లిన, ఫిట్నెస్ లేని బస్సులు నడపడమే ఈ సంఘటనకు కారణమని, ప్రజల భద్రత సౌకర్యాల పట్ల డిపో మేనేజర్ నిర్లక్ష్య ధోరణికి ఇది అద్దంపడుతోందని విమర్శంచారు. నాసిరకం బస్సులు ఇచ్చి మైలేజీ కోసం డ్రైవర్, కండక్టర్లపై ఒత్తిడి చేస్తున్నారని, వారు ఎంత కష్టపడిని ఫలితం ఉండటం లేదన్నారు. సిబ్బంది కొరతతో రోజూ రెండు మూడు సర్వీసులు రద్దు చేస్తున్నారని, విజయవాడ సర్వీసులను కూడా రద్దు చేయాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఆర్‌టిసి అధికారులు నిడదవోలు డిపోను మూసివేసి, ఆ స్థలాన్ని వాణిజ్య సముదాయానికి అప్ప జెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో. గారపాటి ప్రసన్న కృష్ణ, గుమ్మాపు డేనియల్, తూరుగోపు నాని, ఉన్నమట్ల వెంకటేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా నాయక్

కలెక్టర్‌కు పూలమొక్కను అందిస్తున్న నాయక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా రమావత్ కృష్ణ నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో జిల్లా కలెక్టర్ కె. మాధవీ లతను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆర్.కృష్ణ నాయక్‌ను కలెక్టర్ అభినందించారు. జిల్లా స్థాయిలో మీ సేవా ప్రాజెక్ట్ అమలు బాధ్యతలను, పౌర సేవలు, రెవెన్యూ సంబంధిత రీ సర్వే, ఎన్నికల సంబంధ, విధుల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం జెసి ఎన్. తేజ్ భరత్‌ను, డిఆర్ఒ జి. నరసింహులును వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిశారు. 2022లో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికై, అనంతపురం జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకుని, మొదటి పోస్టింగ్‌లో భాగంగా కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తూర్పు గోదావరి జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారని రమావత్ కృష్ణ నాయక్ తెలిపారు. ఇంతకు ముందు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో మేనేజర్‌గా ఎనిమిది ఏళు ,, జిఎస్‌టి, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్‌లో రెండు సంవత్సరాలు ఇన్‌స్పెక్టర్‌గా పని చేసినట్లు తెలిపారు. స్వస్థలం.అనంతపురం కాగా శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల తిరుపతిలో బి టెక్ ఈఈఈ చదివినట్లు తెలిపారు.

పలుచోట్ల 'బాబుతో నేను, భవిష్యత్ గ్యారెంటీ'

ప్రజాశక్తి - పెరవలి, గోకవరం

మండలంలోని నడిపల్లి గ్రామంలో బాబుతో నేను భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిడదవోలు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎ.వెంకటరమణ, ఎ.వెంకటనారాయణ, వి.వెంకటరాయుడు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గోకవరం మండలంలోని రంప ఎర్రంపాలెం గ్రామంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ ఉంగరాల రాము ఆధ్వర్యంలో బాబుతో నేను ఇంటింటికి కరపత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ అరాచకత్వానికి చరమగీతం పాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, కె.భరత్ బాబు, పి.బోసుబాబు, బి హర్షిత, జి మహాలక్ష్మి, ఆర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డిని కలిసిన గిరజాల

ప్రజాశక్తి - కడియం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ వైసిపి కోఆర్డినేటర్, ఎంపి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు కలిశారు. తిరుపతిలోని మిధున్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి కడియం హైస్కూల్ గ్రౌండ్‌లో తన తండ్రి పేరున నిర్మించిన గిరజాల కృష్ణారావు కళావేదిక ప్రారంభించేందుకు రావాలని ఆహ్వానపత్రికను అందించారు. ఆయన సానుకూలంగా స్పందించారని గిరజాల తెలిపారు.

కార్టూ'నిజం'



ఎన్నికల ప్రచారంలో తమరూ ఇలానే చేశారు.. కానీ ఓడిపోయి ఇదే పర్మినెంట్ అవుతుందనుకోలేదు కద్సార్..!!

సమస్యలు పరిష్కరించండి మహాప్రభో..

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు

ప్రజాశక్తి- గోకవరం

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్య లను పరిష్కరించండి మహాప్రభో అంటూ ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు మండల పరిషత్ సమావేశంలో వేడుకున్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ సమావేశం వేదిక అని ప్రజాప్రతినిధులకు ఆయన గుర్తు చేశారు. దీనిపై మండలం లోని 14 గ్రామపంచాయతీల పరిధిలో నెలకున్న సమస్యలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వివిధ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు లేవని, మంచినీటి ఎద్దడి అధికంగా ఉందని, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి రుణం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని, జల జీవన్ మిషన్ పథకంలో పైపులైన్లు, కుళాయిల ఏర్పాటు, మంచినీటి సరఫరాకు కొత్తగా ఒవర్ హెడ్ ట్యాంకులను నిర్మించాలని, రోడ్లను నిర్మించాలని పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఎ చంటిబాబు ఎంపిటిసి సభ్యులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ధాన్యంను రవాణా చేసేందుకు అవసరమైన గోనె సంచులు, జిపిఎస్ మిషన్ తదితర అంశాలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ సమా వేశంలో వైసిపి నాయకులు జనపరెడ్డి సుబ్బా రావు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, పాటి రాంబాబు, మడికి మైనర్ బాబు, చింతల అనిల్ కుమార్, నారాశెట్టి నరసయ్య, దొడ్డ విజయ్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని పెద్దాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకట్రాజు శనివారం ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే జిల్లాస్థాయి టోర్నమెంట్ పోటీల్లో 32 టీములు పాల్గొంటున్నట్లు తెలిపారు. మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు చొప్పున అందించనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొర్లపాటి అన్నవరం, కొర్లపాటి రాము, విల్లూరి రాంబాబు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శాకాంబరిగా లలితా త్రిపుర సుందరీ దేవి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ముక్కామల గ్రామపంచాయతీ పరిధిలోని గవర్లపాలెంలో దుర్గమ్మ అమ్మవారికి శనివారం శాకంబరి అలంకారణ చేశారు. ఉదయం అమ్మవారికి విశేష పూజ, అభిషేకాల అనంతరం దాదాపు 25 రకాల కూరగాయలు, ఆకుకూరలతో కనుల పండుగగా భక్తులు అలంకరణ చేశారు.

నేరాలు ఘోరాలు

దత్తత కూతురే హంతకురాలు
వృద్ధురాలి హత్య కేసులో విస్తుపోయే విషయాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

దత్తత కూతురే తల్లిని హత్య చేసేందుకు సూత్రధారిగా మారిన సంఘటన రాజమహేంద్రవరంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 18న స్థానిక కంబాలపేటకు చెందిన సిద్ధబత్తుల మార్గరెట్ జూలియానా (63) అనుమానాస్పదంగా మృతి చెందింది. సీతానగరం మండలానికి చెందిన మతురాలి సోదరుడు కాటి అజరయ్య ఫిర్యాదుతో త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. జులియా, నాగేశ్వరరావు దంపతులకు పిల్లలు లేకపోవడంతో 13 ఏళ్ల క్రితం ఓ పాపను దత్తత తీసుకుని పెంచుకున్నారు. నాగేశ్వరరావు గతేడాది మృతి చెందారు. నాగేశ్వరరావు ఎఫ్‌సిఐలో మేనేజర్‌గా పని చేసి రిటైర్ అయ్యారు. జూలియా టీచరుగా పని చేసి రిటైర్డ్ అయ్యారు. భర్త చనిపోవడంతో కంబాలపేటలోని సొంతింటిలో తల్లీ కూతుళ్లు కలిసి నివాసం ఉంటున్నారు. బాలిక ఇటీవల గార ఆకాష్‌తో ప్రేమలో పడినట్టు తల్లి గమనించింది. దీంతో బాలికను మందలించింది. తన స్వేచ్ఛకు ఆమె అడ్డు వస్తోందని భావించిన దత్తత కూతురు తల్లిపై ద్వేషం పెంచుకుంది. ఈ నెల 17న సాయంత్రం 7:30 గంటలకు మార్గరెట్ జూలియా ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడిపోయింది. గాయం తగలడంతో ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటోంది. ఇదే అవకాశంలో భావించిన బాలిక తన ప్రేమికుడైన ఆకాష్‌కు సమాచారం అందించింది. తన తల్లిని అంతముందిస్తే రూ.కోట్ల ఆస్తి సొంతం చేసుకోవచ్చని భావించింది. దీంతో ఒక పథకం ప్రకారం ఆకాష్ స్నేహితులైన అక్షయ్ కుమార్, దినేష్ రాయి అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇంటిలోకి ప్రవేశించారు. నిద్రపోతున్న తల్లిని దినేష్ రాయి ఆమె కాళ్లు, అక్షయ్ కుమార్ చేతులను ఒకేసారి గట్టిగా కదలకుండా పట్టుకోగా బాలిక, ఆకాశ్ ఆమె ముఖంపై అక్కడ ఉన్న క్లాత్‌తో నొక్కి ఊపిరి ఆడకుండా హత్య చేసినట్టు విచారణలో వెల్లడైందని డిఎస్‌పి కె.విజయపాల్ తెలిపారు. నిందితులు నలుగురినీ శనివారం గామన్ వంతెన వద్ద అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. వారిని మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు తెలిపారు.

పిడిగుద్దులతో ఆటో డ్రైవర్‌ను చంపిన వ్యక్తి

ప్రజాశక్తి-కాకినాడరూరల్

కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ వద్ద దారుణం చోటు చేసుకుంది. ఆటో డ్రైవర్ బైక్ను ఢీకొట్టిన సంఘటనలో కోపోద్రిక్తుడైన ద్విచక్రవాహనదారుడు ఆటో డ్రైవర్ను పిడిగుద్దులు గుద్దాడు. దీంతో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు నాగమల్లి తోట జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్ బైకిస్ట్ ను ఓవర్ టేక్ చేస్తుండగా బైకిస్ట్ ను ఢీకొట్టాడు. ఈ నేపథ్యంలో బైకిస్ట్ కోపోద్రిక్తుడై ఆటో డ్రైవర్ను ముఖంపై పిడిగుద్దులు గుద్దాడు. ఈనేపథ్యంలో ఆటో డ్రైవర్ కుప్పకూలిపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకొన్న సర్పవరం సిఐ ఆకుల మురళీ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్ ను స్థానిక జి జి హెచ్ కు తరలించారు. అప్పటికే ఆటో డ్రైవర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సర్పవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి నిందుతుడు కోసం సంబంధిత ఘటన స్థలంలో సిసిపుటేజ్ ను పరిశీలిస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

216ఏ జాతీయ రహదారిపై చొప్పెల్ల లాకుల వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మూలస్థాన అగ్రహారంకి చెందిన అడపా మురళి వెంకటేశ్వర్లు(48) మండపేట మొబైల్ షాపులో పని చేసుకుంటున్నాడు. యథావిధిగా శుక్రవారం రాత్రి తన పనిని ముగించుకుని బైకుపై రాజమహేంద్రవరం వైపు నుంచి తన స్వగ్రామమైన మూలస్థాన అగ్రహారం చేరుకునేందుకు 216ఎ జాతీయ రహదారిపై వస్తున్నాడు. ఈ క్రమంలో చొప్పెల్ల లాకుల వద్దకు వచ్చుసరికి ఏదో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి బలంగా ఢీకొని అతని మీదుగా వెళ్లిపోయింది. దీంతో వెంకటేశ్వర్లు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మతుడి కుమారుడు మణికంఠ శనివారం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం శివారు ముచ్చిమిల్లి గ్రామంలో ఒక రూమ్ లో క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందని సమాచారంపై రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు సిబ్బందితో కలిసి శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చల్లా వెంకటరమణ , పైడి జయ సూర్య మణికంఠలను అరెస్ట్ చేశారు. వారి వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్స్ సీజ్ చేసి రూ.10 లక్షల 60 వేలను అకౌంట్ నందు ఫ్రీజ్ చేశారు. ఈ కేసులో మొబైల్ డేటా ఆధారంగా మరికొంతమంది వ్యక్తులను గుర్తించామని వారు పరారీలో ఉన్నారని ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ వివరించారు.

జెడ్‌పిటిసిపై దాడి కేసులో నిందితులకు 41 నోటీసులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలోని తోటపేట గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మంత్రి వేణు సమక్షంలో రామచంద్రపురం జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నిడి వెంకటేశ్వరరావుపై దాడి జరిగిన విషయం విదితమే. ఈ కేసులో విచారణ అనంతరం నిందితులైన దామిశెట్టి గంగాపురుషోత్తం, అతని కుమారుడు దామిశెట్టి సత్యనారాయణ మూర్తులకు శనివారం 41 సెక్షన్ కింద నోటీసులు జారీ చేసినట్లు ఎస్ఐ బి.వినోద తెలియజేశారు. ఈ మేరకు కేసులో నిందితులపై పెట్టిన కేసులు బెయిల్ బుల్ కావడంతో వారికి పోలీస్ స్టేషన్లో బెయిల్ మంజూరు చేసినట్లు ఎస్ఐ వివరించారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని పూర్తి అయిన వెంటనే కోర్టుకు బదిలీ చేస్తామని ఎస్ఐ వివరించారు.

యానాం వార్తలు

ఒక్క రూపాయి భోజనాన్ని పరిశీలిస్తున్న మల్లాడి

ఒక్క రూపాయి భోజనం పరిశీలన

ప్రజాశక్తి-యానాం

యానాం ఓల్డ్ ఏజ్ హెూమ్ ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒక్క రూపాయికే భోజనం అందించే కార్యక్రమాన్ని ఓల్డ్ ఏజ్ హోమ్ ఫౌండర్ ఛైర్మన్ మల్లాడి కష్ణారావు శనివారం పరిశీలించారు. యానంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఈ ఒక్క రూపాయి భోజనం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో ఘనంగా ఆయుధ పూజ

ప్రజాశక్తి-యానాం

విజయదశమిని పురస్కరించుకుని యానాం జనరల్ హాస్పిటల్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో శనివారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆసుపత్రి డ్రైవర్లు మల్లాడి కష్ణారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సన్యాల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యానాం

యానాం పరిధిలోని కాకి వారి వీధిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 17న అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కాకి నాగేశ్వరరావుకు చెందిన ఇల్లు దగ్ధమైన విషయం తెలిసిందే.ఈ మేరకు ఆర్ఎఒ మునిస్వామి శనివారం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం తరఫున రూ.23,800 చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.

రాష్ట్రరాజకీయాలకు కేంద్రంగా 'తూర్పు'

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాలకు జిల్లా కేంద్ర బిందువుగా మారింది. చంద్రబాబు అరెస్టు అనంతరం అధికార, ప్రతిపక్ష నేతల విమర్శలు, ప్రతి విమర్శలకు జిల్లా వేదికైంది. టిడిపితోనే తమ పొత్తు అని గత నెలలో ములాఖత్ అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టత ఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తాజాగా ఈ నెల 23న జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ జిల్లా వేదికగా సమావేశం కానున్నట్టు ప్రకటించారు. దీంతో అందరి చూపు జిల్లాపైనే అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే తాజా సమావేశంతో ఎటువంటి స్పష్టతను ఇస్తాయో వేచిచూడాల్సి ఉంది. చంద్రబాబును రిమాండుకు తరలించి నాటి నుంచి సతీమణి నారా భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, నారా లోకేష్ 40 రోజులుగా జిల్లాలోనే బస చేస్తున్నారు. చంద్రబాబుతో ఎప్పటికపుడు ములాఖత్ అయి యోగక్షేమాలు తెలుసుకోవటంతో పాటు పలువురు ముఖ్యనాయకులను కలుస్తున్నారు. ప్రజల మద్దతు కోరడంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ వివిధ ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించి తమ నిరసన తెలుపుతున్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అనుసరిస్తున్నాయి. మరోవైపు చంద్రబాబు కుటుంబానికి సానుభూతి తెలిపేందుకు వివిధ ప్రాంతాల నుంచి ముఖ్యనాయకులు అధిక సంఖ్యలో జిల్లాకు తరలి వస్తున్నారు. తమ సంఘీభావం తెలుపుతున్నారు. తాజాగా 'భవిష్యత్తుకు గ్యారంటీ' నిజం గెలవాలి వంటి కార్యక్రమాల కార్యచరణ ప్రకటించడంతో అధికార పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. తేదేపా అధినేత చంద్రబాబు జైలు నుంచి డైరెక్షన్ ఇస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు.

పాలకుల తీరు ప్రజలు బేజారు

పాలనా యంత్రాంగం తీరు ప్రజలను విస్మయానికి గురి

చేస్తోంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లా పరిషత్ సమావేశం కాకినాడ కేంద్రంగా ఇటీవల నిర్వహించిన విషయం విదితమే. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లలో జిల్లాలో ప్రధాన రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికీ పరిష్కార మార్గం చూపలేదు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో తాజా సమావేశం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. పాలనా యంత్రాంగం స్పష్టమైన భరోసా ఇస్తుందని ఆశించిన వారికి ఈ సమావేశం నిరాశే మిగిలింది. అత్యంత కీలకమైన ఈ సమావేశానికి సైతం ప్రజా ప్రతినిధులు మొక్కుబడిగా హాజరు కావటం, ప్రజా సమస్యలను ఒకరిద్దరు ప్రస్తావించిన్పటికీ స్పష్టమైన భరోసా లభించకపోవటం వంటివి సామాన్యులను సైతం కలవరానికి గురి చేశాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకుని ప్రజలు, ఉద్యోగుల, వివిధ రంగాల సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గం చూపించాలని ప్రజలు కోరుతున్నారు. తాజాగా ధాన్యం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించిన విషయం విదితమే. పారదర్శకత పేరుతో తీసుకొచ్చిన బయోమెట్రిక్ విధానం రైతులకు మరిన్ని చిక్కులు తెచ్చిపెడుతోంది. కౌలు రైతులు తమ పంటలను అమ్ముకునేందుకు ఈ ఏడాది ఇబ్బందులు తప్పవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించి ధాన్యం కొనుగోలులో నిబంధనలు సరళతరం చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోకతప్పదనే హెచ్చరికలు విన్పిస్తున్నాయి.

ప్రజా సమస్యలపై ప్రజా రక్షణ భేరి

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం ప్రజా రక్షణ భేరి కార్యక్రమానికి పిలుపునిచ్చింది. రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి సొంత అజెండాలే ధ్యేయంగా రాజకీయం చేస్తున్న విషయం విదితమే. ప్రత్యామ్నాయ విధానాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం సాధ్యమని తెలియజేస్తూ ప్రజలను చైతన్య పర్చుతూ ఆందోళనా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ దశలవారీ ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం విదితమే. తాజాగా ప్రజారక్షణ భేరి పేరుతో జిల్లా కేంద్రాలలో బహిరంగ సభల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి.

లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

స్థానిక కోర్ట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించారు. అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాహన ప్రమాద బీమా కేసులు 17, ఫ్రీ ఎడ్యుకేషన్ కేసులు ఒకటి పరిష్కరించినట్లు న్యాయమూర్తి శ్రీనివాసరావు తెలిపారు. వీటి ద్వారా రూ.88.35 లక్షల కక్షిదారులకు అందించినట్లు చెప్పారు. ప్రత్యేక లోక్ అదాలత్‌లో వాహన ప్రమాద బీమా కేసులు, భూ నష్టపరిహార కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వై.ప్రకాశరావు పాల్గొన్నారు. అలాగే మండల సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రాజమహేంద్రవరంకు చెందిన బుద్ధుడు కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి ధర్మారావు, సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.సాయికృష్ణ, ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జెబిటిఎస్ దేవి బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు బొబ్బా భారతి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌కు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సివిల్ సర్వీసెస్‌కు పోటీ పడే వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' అనే పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.సదీప్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా బలహీనమైన/ వెనుకబడిన వర్గాల అభ్యర్థులు యుపిఎస్‌సి నిర్వహించే ఫిలిమనరీ అండ్ మెయిన్ పరీక్షల్లో అర్హత సాధించిన వారి కోసం నగదు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించనుందని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.1 లక్ష ప్రోత్సాహకం, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50 వేలు ప్రోత్సాహకం అందిస్తారని తెలిపారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు jnanabhumi.ap.gov.in పోర్టల్లో అందించిన వెబ్ లింక్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తును నమోదు చేసి నింపాలని, పోర్టల్లో దరఖాస్తులను వచ్చే నెల 4వరకూ స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ అన్నారు. శనివారం సాయంత్రం కె.గంగవరం మండలం కుడుపూరు గ్రామంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప..గడపకూ వెళ్లిసంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి స్థానికంగా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంబాబు, ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, ఎండిఒ ఎన్. శ్రీనివాస్, తహాశీల్దార్ వైద్యనాథశర్మ , పెట్టా శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,తదితరులు,పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ఆలమూరు ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని సందిపూడిలో ఆయన ఆధ్వర్యంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ గ్రామంలో 183 ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 30 మందికి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎఎంసి ఛైర్మన్ వై.నాగేశ్వరరావు, నేతలు తోరాటి రాంబాబు, సొసైటీ ఛైర్మన్ మోటుపల్లి వెంకన్న, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, తహాశీల్దార్ ఐపి.శెట్టి, డిటి జానకి రామయ్య, సర్వేయర్ సందీప్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యానర్ల తొలగింపుపై సర్పంచ్ ఆగ్రహం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రతిపక్షాల బ్యానర్లు మాత్రమే తొలగిస్తున్నారు.. అధికార పార్టీ బ్యానర్లు ఎందుకు తొలగించడం లేదు.. ఎటువంటి సమస్యలు లేనప్పుడు బ్యానర్లు ఎందుకు తొలగిస్తున్నారు అంటూ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ మండిపడ్డారు. శనివారం సమనస గ్రామ పంచాయతీ పరిధిలో విలసవిల్లి తూము, సమనస సెంటర్ వద్ద సమనస గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు పరమట శ్యామ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తన అభిమానులు బ్యానర్లు ఏర్పాటుచేశారు. ఈ బ్యానర్లను పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు తొలగించే ప్రయత్నం చేయడం తో విషయం తెలుసుకున్న శ్యామ్ కుమార్, తన అనుచరులు చేరుకుని బ్యానర్లు తొలగించడాన్ని అడ్డుకున్నారు. వివరాలు ఇవి.. సమనస గ్రామ పంచాయతీ రంగాపురంలో వైసిపి స్తూపం ప్రారంభోత్సవానికి మంత్రి విశ్వరూప్ తమ గ్రామానికి వస్తున్నారని, ఆయనకు ఎటువంటి ప్రతిపక్షాల బ్యానర్లు కనిపించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో అనేక బ్యానర్లు ఉండగా సమనస పంచాయతీ కి మాత్రమే ఈ నిబంధన పెడుతున్నారా అంటూ శ్యామ్ కుమార్ మండిపడ్డారు. చట్టపరమైన ఎటువంటి జిఒ ఉన్నా తనకు చూపించాలని, సమనస పంచాయతీ కి మాత్రమే నిబంధన పెట్టడం ఏంట న్నారు. ఈ నేపథ్యంలో పం చాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్‌ల మధ్య కొంత వాగ్వా దం జరిగింది. ఎట్టిపరిస్థితుల్లోనూ బ్యానర్లు తొల గించడానికి కుదరదంటూ శ్యామ్ కుమార్ చెప్పారు.

రాష్ట్రస్థాయి న్యాయ సదస్సుకు తరలిన బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు లో జరిగిన రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సదస్సు కు రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తరలి వెళ్లారు. అప్లికేషన్స్ మీద రూ.20లు స్టాంపులు అంటించాలని బార్ కౌన్సిల్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా గత15 రోజులు గా న్యాయవాదులు ఆందోళన చేస్తున్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి మురళీమోహన వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్,లు ఉపాధ్యక్షులు శర్మ, సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ చిన్నం వీరెడ్డి, న్యాయవాదులు పిల్లా పద్మీ, కె.భరతకుమార్, కెవివి.సత్యనారాయణ, టి.చలపతి, నీలం మధుసూదనరావు, మహిళా న్యాయవాదులు తరలి వెళ్లారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మామిడికుదురు

పాశర్లపూడిలో ఆర్ఆర్ కాలనీలో ఆర్ఆర్ నిధులు రూ.55 లక్షల వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి నాగరాజు, జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజి బాబు, సొసైటీ అధ్యక్షులు కటకంశెట్టి ఆదిత్య, యువివి.సత్యనారాయణ, కుసుమ శ్రీధర్, ఎంపిటిసి సభ్యులు నెల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకునికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రోళ్ళపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పుల్లింగి సత్తిబాబు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం సత్తిబాబును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సత్తిబాబును ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైసిపి నాయకులు చెల్లిపోయిన శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హోమియో శిబిరంలో మందుల అందజేత

ప్రజాశక్తి-మండపేట

అర్తమూరులో ఎస్‌బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత హోమియో 164వ మెడికల్ క్యాంపును ట్రస్ట్ ఛైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి మునిసిపల్ ఛైర్మన్ పతివాడ నూకదుర్గా రాణితో కలసి ప్రారంభించారు. పలువురి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం రాజమహేంద్రవరానికి చెందిన డాక్టర్ అల్లూరి రామలింగయ్య ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్ల సహకారంతో క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ట్రస్ట్ సభ్యులు ఉద్దగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత విశ్వనాథం మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చల్లపల్లి కి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సలాది విశ్వనాథం (59) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విశ్వనాథం కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్ఎల్ఎ, అమలాపురం నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విశ్వనాథం మృతి పట్ల టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, కార్యదర్శి కొల్లు శ్యాంసుందర్, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అమలాపురం నియోజ కవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గొల కోటి చిన్న తదితరులు సంతాపం తెలిపారు.

జి.పి.ఎ. రద్దు చేస్తూ ఇచ్చుప్రకటన

నా క్లయింటు రాజమండ్రి కాపురస్తులు అనగా **గన్ని కుమార అచ్చుత లక్ష్మీనారాయణ భాస్కరరావు, తండ్రి:(లేటు) గన్ని పట్టాభి రామయ్య** గారు గతంలో అనగా ది.16-11-1990 తారీఖున వారి తమ్ముడు గారు అయిన గన్ని లింగ రాజా వీరవెంకట రామమోహన రావు గారికి పైన తెలిపిన తేదీనాటి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ని రద్దు చేయడమైనది అని ఈ పేపరు ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయుచున్నాము.

పి.ఎ.ఎస్.మూర్తి
అడ్వకేట్, డో.నెం.6-14-6/1, శివాలయం సందు, టి.నగర్, రాజమండ్రి. సెల్: 94919 19225

In The Court Of The Vth Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 1066/2022

Between:
Nuutukurthi Venkanna Babu ...Plaintiff
AND
Alla Anilkumar ...Defendant

TO: Alla Anilkumar, S/o. Satyanarayana, Aged 35 Years, A.R.Constable, P.C.No. 3295, D.No. 1-1A-3/4, Mahatma Street, Near Reserve Police Church, Bhanugudi Centre, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా తప్పించుకు తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయుటకు ఉత్తర్వులు ఇచ్చినారు. ది.10-11-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున పై తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 98497 15132

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: అనకాపల్లి
O.S.No. 70/2023

Between:
Ventrapathi Prasad, S/o. Ventrapathi Vishnu, Hindu, Aged 35 Years, Residing at Buchiyya Nagar, Pidimgoyyi Village, Rajamahendravaram Rural, Rajamahendravaram District. ...Plaintiff
AND
Venga Raja Sekhar, S/o. Late Venkata Trinadh, Hindu, Aged 40 Years, Residing at D.No. 23-1-27/28, Bhavya Builders, Flat No. 302, Near Brother Church, Korukonda Road, Rajamahendravaram Urban, Rajamahendravaram District. ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.31-10-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.వెంకటరమణ
ఎల్.అయ్యప్ప
అనకాపల్లి, 21-10-2023. అడ్వకేట్స్, అనకాపల్లి.

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: అనకాపల్లి
I.A.No. 67/2023 in O.S.No. 70/2023

Between:
Ventrapati Prasad, S/o. Ventrapati Vishnu, Hindu, Aged 35 Years, Residing at Buchiyya Nagar, Pidimgoyyi Village, Rajamahendravaram Rural, Rajamahendravaram District. ...Petitioner /Plaintiff
AND
Venga Raja Sekhar, S/o. Late Venkata Trinadh, Hindu, Aged 40 Years, Residing at D.No. 23-1-27/28, Bhavya Builders, Flat No. 302, Near Brother Church, Korukonda Road, Rajamahendravaram Urban, Rajamahendravaram District. ...Respondent /Defendant

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.31-10-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషనులో మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.వెంకటరమణ
ఎల్.అయ్యప్ప
అనకాపల్లి, 21-10-2023. అడ్వకేట్స్, అనకాపల్లి.

In The Honourable Court of The IInd Additional Junior Civil Judge at Kakinada
C.C.No.514/2017

Between:
Yerusu Srinivasu ...Petitioner /Complainant
AND
Smt. Palla Venkata Satya Saritha Ramani, W/o. (Late) Kadagana Vijay Anand, Proprietor Flowers Advanced Cosmetic Clinic, D.No. 45-34-13, Sangam Office, Akkayyapalem, Visakhapatnam, Visakhapatnam District. Present Residing at D/o. (Late) Palla Satya Rao, D.No. 3-46, George Peta, Near Venugopala Swamy Temple, Yanam Road, Neelapalli, Tallarevu Mandal, Kakinada District. ...Respondent /Accused

ముద్దాయి హాజరు కొరకు నోటీసు

పై నెంబరు గ్రంథములో ముద్దాయి అయిన మీపై ఫిర్యాది వారు సెక్షన్ 138/ of NI Act క్రింద దాఖలు చేసిన కేసులో ... 25-10-2023వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:00 ని॥లకు హాజరు కావలెను ...

E.GOVINDA REDDY
Advocate, Visakhapatnam.
Cell: 82472 12017

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 246/2022
ఐ.ఎ.నెం. 148/2023

బిట్వీన్:
సావిటి నాగరాజు ...వాది
మరియు
దాసరి రాంబాబు, తండ్రి: వీర్రాజు, వృత్తి: వ్యాపారం, రెసిడెంట్ ఆఫ్ డో.నెం. 6-24, మార్కెట్ వీధి, జగ్గంపేట టౌన్ & మండల్, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీకు వాది ఎన్ని పర్యాయములు దావా నోటీసులు పంపియున్ననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ రూపములో దావా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.30-10-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

షేక్ వల్లీ బాబు
సెల్: 99480 12322
కాపిశెట్టి శ్రీనివాసరావు
పెద్దాపురం, 21-10-23. సెల్: 99481 32864
న్యాయవాదులు, పెద్దాపురం.

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 246/2022
ఐ.ఎ.నెం. 721/2022
ఐ.ఎ.నెం. 146/2023

బిట్వీన్:
సావిటి నాగరాజు ...వాది
మరియు
దాసరి రాంబాబు, తండ్రి: వీర్రాజు, వృత్తి: వ్యాపారం, రెసిడెంట్ ఆఫ్ డో.నెం. 6-24, మార్కెట్ వీధి, జగ్గంపేట టౌన్ & మండల్, కాకినాడ జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీకు వాది ఎన్ని పర్యాయములు దావా నోటీసులు పంపియున్ననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున వాది కోరిక మేరకు శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ రూపములో దావా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసియున్నారు. సదరు కేసు **ది.30-10-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. పై తేదీన కోర్టు యందు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున దావా పరిహారములు పరిష్కరించబడును.

షేక్ వల్లీ బాబు
సెల్: 99480 12322
కాపిశెట్టి శ్రీనివాసరావు
పెద్దాపురం, 21-10-23. సెల్: 99481 32864
న్యాయవాదులు, పెద్దాపురం.

Form No.2 Summons for Settlement of Issue (order V Rules 3&5)
IN THE COURT OF ADDL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT: HAYATHNAGAR O.SNO. 245 of 2021

Between:
Vijay Krishna Parasi ...Plaintiff
AND
Kankanala Aruna and Others ...Defendants

To
2. Devarapalli Vijay Sunand S/o.Late. D. Joseph, aged about 47 years, Occ:Business, R/o.H.NO.54-6-3, AVA Road, Danavaipeta, Rajahmundry E.G
3. Gongada Srinivasa Rao S/o. G. Narasimha Rao, aged about 52 years, Occ: Business, R/o.85-2-1/2, VL Puram, Sainagar, All Bank Colony, Rahamath nagar, Rajahmundry, E.G Dist.

Whereas the above named plaintiff has filed a suit for declaration of Regd Sale Deed No. 214 and 215 of 2021 dt.13.02.2012 and cancellation of Regd. Sale Deed No.8237 and 8239 of 2016 dt. 10.08.2016 and consequential Relief of Injunction.

The said suit is posted for your appearence on **01.11.2023 at 10.30 AM** before the Hon'ble Addl. Junior Civil Judge, R.R.Dist. at Hayathnagar, Either in person or duly appointed an Advocate to answer the claim, failing which the said suit will be heard and determined set exparte.

(By order of thr court)
COUNSEL FOR PLAINTIFF
B. VIJAYA KUMAR
ADVOCATE
16-11-511/C/64, Prathap Nagar, Hyd.
Cell: 92466172841